
సర్వే చేస్తున్న ప్రదేశంలో ఆందోళనకు దిగిన రైతులు

భూములు లాక్కుంటే బతికేదెలా?

గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు సర్వే పనులను అడ్డుకున్న గిరిజన రైతులు

వెనుదిరిగిన అధికారులు

ఆమనగల్లు , జనవరి 8 (ఆంధ్రజ్యోతి): ఔటర్ రింగ్ రోడ్డు నుంచి ఫోర్త్‌సిటీ మీదుగా ప్రతిపాదిత రీజినల్ రింగ్‌రోడ్డు వరకు నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ రోడ్డు సర్వే పనులను ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సాకి బండ తండా వాసులు అడ్డుకున్నారు. ఉన్న కొద్దిపాటి వ్యవసాయ భూమిని రోడ్డు పేరిట తీసుకుంటే తాము ఎలా బతుకుతామని గిరిజన రైతులు అధికారులను ప్రశ్నించారు. గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు పనులను నిలిపివే యాలని వారు డిమాండ్ చేశారు. బుధవారం ఆర్వీ కన్సల్టెన్సీ సంస్థ ప్రతి నిధులు, రెవెన్యూ అధికారులు, పోలీసు సిబ్బంది సాకిబండ తండాలో గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు సర్వే పనులు చేపట్టేందుకు రాగా గిరిజన రైతులు అడ్డుకు న్నారు. ప్రభుత్వం ఏకపక్షంగా భూములను ఎలా తీసుకుంటుందని నిల దీశారు. అధికారులు నచ్చ చెప్పినా శాంతించలేదు దీంతో చేసేదేమీ లేక సర్వే సిబ్బంది, రెవెన్యూ అధికారులు, పోలీసులు వెనుదిరిగారు. కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు పత్యానాయక్, మణిపాల్, బోడియా, చందర్, పాండు, రవిరా థోడ్, రమేశ్, గోపి, లాలు, విజయేందర్, రాజ, వినోద్, శివరామ్, జానియా, కుమార్, హరి, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పాల్మాకుల జంగయ్య

ప్రజల పక్షాన పోరాడేది సీపీఐ

» జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్మాకుల జంగయ్య

చేవెళ్ల, జనవరి 8 (ఆంధ్రజ్యోతి) : ప్రజల పక్షాన పోరాడేది ఒక్క సీపీఐ మాత్రమేనని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్మాకుల జంగయ్య అన్నారు. బుధవారం చేవెళ్లలోని అంబేడ్కర్ భవన్‌లో నిర్వహించిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న పార్టీ సీపీఐ మాత్రమే నని పేర్కొన్నారు. వందేళ్ల వేడుకలను అన్ని గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. అధికారంలో ఉన్నా లేకపోయిన ప్రజల పక్షాన పోరాటం చేసిన ఘనత ఈ పార్టీకే దక్కిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ప్రభు లింగం, పొనుగంటి పర్వతాలు, సత్తిరెడ్డి, సురదీర్, శ్రీనివాస్, జంగయ్య, వడ్ల సత్యనారాయణచారి పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

రంగారెడ్డి అర్బన్, జనవరి 8 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ గురుకు లాల్లో ప్రవేశాల కోసం విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ నారాయణరెడ్డి సూచించారు. 2025-26 విద్యా సంవత్సరంలో వివిధ గురుకులాల్లో ఇంగ్లీష్ మీడి యంలో ప్రవేశాల కోసం ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23 కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహిస్తుందని తెలి పారు. విద్యార్థినీ విద్యార్థులు ఆన్‌లైన్ లో ఫిబ్రవరి ఒకటో తేదీ లోపు దర ఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకోవడానికి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, బర్త్ సర్టిఫికెట్, ఫొటో అవస రమని చెప్పారు. ధ్రువీకరణ పత్రాల జారీ కోసం కలెక్టరేట్‌లో సహాయ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. 2025-26 విద్యా సంవత్సరా నికి ఎస్సీ, ఎస్టీ, బీసీ సాధారణ గురు కులాల్లో ప్రవేశాల కోసం ఆసక్తిగల విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా గడువు లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

మైనారిటీ బాలుర హాస్టల్‌లో..

మైనారిటీ బాలుర హాస్టల్‌లో ప్రవేశం కోసం జిల్లాలో ఇంటర్, ఆపై చదువుతున్న విద్యార్థుల నుంచి దర ఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి కె. నవీన్ కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలి పారు. దరఖాస్తు చేసుకునే విద్యా ర్థుల తల్లిదండ్రుల ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ2 లక్షలు ఉండాలన్నారు. రిజిస్ట్రేషన్ ప్రాతిపది కన ప్రవేశాలు ఉంటాయని తెలి పారు. రాజేంద్రనగర్‌లో ఎన్ఐఆర్డీకి ఎదురుగా ఉన్న పోస్ట్‌మెట్రిక్ బాలుర వసతి గృహంలో దరఖాస్తులను అందజేయాలని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో ఉన్న కళాశాలలో చదువు తున్న మైనారిటీ విద్యార్థులు అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాల కోసం 7801006013 ఫోన్ నెంబర్‌ను సంప్ర దించాలని ఆయన కోరారు.


కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న మోడల్ స్కూల్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు(ఫైల్)



జీతాలు మహాప్రభో..!

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేడుకోలు

ఉమ్మడి జిల్లాలో 4 నెలలుగా అందని వేతనాలు

ఉద్యోగుల శ్రమదోపిడీ చేస్తున్న ఏజెన్సీలు

భారంగా మారిన కుటుంబ పోషణ



మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కష్టాలు అన్నీఇన్నీ కావు. పని ఎక్కువ.. జీతం తక్కువ. అదైనా నెలనెలా వస్తుందా అంటే అది కూడా రాదు. నెలల కొద్దీ వేతనాలు రాక బతుకు బండి లాగలేకపోతున్నారు. జీతాలు ఇప్పించండి మహాప్రభో.. అంటూ ఉన్నతాధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అయినా వారు కనికరించడం లేదు. ఇలాగైతే కుటుంబాన్ని పోషించుకునేది ఎలా అని ఆవేదన చెందుతున్నారు.

రంగారెడ్డి అర్బన్, జనవరి 8 (ఆంధ్రజ్యోతి) : వారంతా చిరుద్యోగులు. ప్రభుత్వ శాఖల్లో పనిచే స్తున్నామన్న పేరే తప్ప ఉద్యోగ భద్రత ఉండదు. నెలంతా పనిచేస్తే వచ్చేది. రూ.15 వేల నుంచి రూ.20వేల లోపే. శ్రమ దోపిడీకి చిరునామాగా మారిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతినెలా సక్ర మంగా జీతాలు అందటం లేవు. ఒకటో తేదిన ఇవ్వాల్సిన జీతాలు 4 నెలలు అవుతున్నా అంద లేదు. జీతాలివ్వండి మహాప్రభో అంటూ విద్యా శాఖ డైరెక్టర్, జిల్లా కలెక్టర్, డీఈవోను కలిసి విన్నవించుకుంటున్నారు. రేపు మాపు అంటూ కాలం వెల్లదీయడమే తప్ప వేతనాలు అందటం లేదు. కుటుంబ పోషణ భారంగా ఉందంటూ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు వాపోతున్నారు.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 194 మోడల్ స్కూల్స్ ఉండగా.. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల 19 మోడల్ స్కూల్స్ ఉన్నాయి. వికారాబాద్‌లో పది, రంగారెడ్డి జిల్లాలో 9 మోడల్ స్కూల్స్ ఉన్నాయి. ఈ స్కూళ్లలో టీజీటీలు, పీజీటీలు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నారు. ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ఫిజికల్ డైరెక్టర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు,

మిగతా 8వ పేజీలో...


గడ్డమల్లాయగూడ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద హిమాచల్ ప్రదేశ్ ప్రజాప్రతినిధులు

గ్రామాల్లో అభివృద్ధి పనులు భేష్

» హిమాచల్ ప్రదేశ్ ప్రజాప్రతినిధులు

యాచారం, జనవరి 8 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు భేషుగ్గా ఉన్నాయని హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర కార్సోగ్ బ్లాక్ పంచాయతీ ప్రజాప్రతినిధులు కితాబు ఇచ్చారు. ఆ బృందం బుధవారం మండ లంలోని గడ్డమల్లాయాగూడ గ్రామంలో పర్య టించింది. వారు యాచారం మండల పరిషత్ అధికారి నరేందర్‌రెడ్డి తోపాటు మాజీ సర్పంచ్ అచ్చన జంగయ్యతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నిధు లతో ఎలాంటి అభివృద్ధి పనులు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. సామాజిక పింఛన్ల పంపిణీ, మహిళా సంఘాల పనితీరు, నర్సరీలు, పల్లెప్రకృతి వనాల నిర్వహణ, వర్మీ కంపోస్ట్ ఎరువుల తయారీ తదితర విషయాలపై ఆరా తీశారు. వీరి వెంట జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ కోర్స్ కో-ఆర్డినేటర్ శశిరేఖ, సీనియర్ కన్స ల్టెంట్ శిక్షణాధికారి నాగలక్ష్మి, అరుణ్‌కుమార్, నరేంద్రకుమార్, వీరేంద్రకుమార్, యామన్‌కు మార్, నరేందర్‌రెడ్డి, లింగయ్య, శివశంకర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

పోలెపల్లి- మంగళికుంట తండా రోడ్డు దుస్థితి



బాబోయ్.. ఇదేం దారి?

పూర్తిగా పాడైన పోలెపల్లి- మంగళికుంట తండా రోడ్డు

రెండు దశాబ్దాలుగా నిర్వహణకు నోచని రోడ్డు

శంకుస్థాపన చేసి ఏడాది గడిచినా చేపట్టని పనులు

రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ఆమనగల్లు , జనవరి 8 (ఆంధ్రజ్యోతి): రెండు జిల్లాలను కలిపే మండల పరిధిలోని పోలెపల్లి గేటు నుంచి పోలెపల్లి మీదుగా మంగళి కుంట తండా వరకు వెళ్లే బీటీ రోడ్డు నరకప్రా యంగా మారింది. అడుగడుగునా బీటీ కొట్టుకుపోయి కంకరతేలి ప్రమాదకరంగా తయారైంది. రోడ్డుపై ఏర్పడిన గోతులను కూడ పూడ్చకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటు న్నాయి. పూర్తిగా పాడైన ఈ రోడ్డుపై ఏళ్లకాలంగా రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండు దశాబ్దాల క్రితం నిర్మించిన 3 కిలోమీ టర్ల ఈ రోడ్డు నిర్వహణ లేక కళాహీనంగా మారింది. చాలాచోట్ల బీటీ లేచి, కంకర కొట్టుకుపోయి గోతులేర్పడింది. అసలే అంతంత మాత్రంగా ఉన్న రోడ్డు వర్షాలు, రాకపోకల రద్దీతో మరింత దెబ్బ తింది. దీంతో తరచూ చిన్నచిన్న ప్రమాదాలు చోటుచేసుకుంటు న్నాయి. ఈ రోడ్డు మీదుగా ఆమనగల్లు, నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలాలకు చెందిన అనేక గ్రామాల ప్రజలు, ప్రయాణి కులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. వెల్దండ మండలంలోని అంకమోని కుంట, సల్లపల్లి, బొల్లంపల్లి, గ్రామస్తులకు ఈ రోడ్డు ఎంతో సౌకర్యంగా ఉంది. మాడ్గుల, ఆమనగల్లు మండలాలకు

మిగతా 8వ పేజీలో...

మరమ్మతులు చేపట్టాలి



పోలెపల్లి గేటు నుంచి పోలెపల్లి గ్రామం మీదుగా మంగళి కుంట తండాకు వెళ్లే రోడ్డు పూర్తిగా పాడైంది. దీంతో వాహనాల రాకపో కలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. 2006లో నిర్మించిన బీటీ రోడ్డు నిర్వహణ లేక గోతులేర్పడి కంకరతేలి తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. నిధులు విడుదల చేసి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి.

దోనాదుల సత్యం, పోలెపల్లి

విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

చౌదరిగూడ, జనవరి 8(ఆంధ్ర జ్యోతి): కొందుర్గు మండల పరిధిలోని మహాదేవ్‌పూర్ సబ్‌స్టేషన్ 33 కేవీ ఫీడర్ మరమ్మతులు నిర్వహిస్తున్న నేపథ్యంలో గురువారం విద్యుత్ సరఫ రాలో అంతరాయం ఉంటుందని ఏఈ రవికుమార్ తెలిపారు. మూట్పూర్, రేగడి చిల్కమర్రి, చుక్కమెట్టు, టేకుల పల్లి, బైరంపల్లి, మహాదేవ్‌పూర్ గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కరెంటు నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఫోర్త్‌సిటీ రోడ్డు భూసేకరణపై వాగ్వాదం

- రైతులతో అధికారుల మీటింగ్
- సమావేశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల వాగ్వాదం
- సమావేశం వాయిదా

7



సంక్రాంతి తర్వాత బీజాపూర్ హైవే విస్తరణ

రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

జిల్లా అభివృద్ధిని విస్మరించిన గత ప్రభుత్వం

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

చేవెళ్లలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం

చేవెళ్ల, జనవరి 8 (ఆంధ్రజ్యోతి) : సంక్రాంతి పండుగ తర్వాత హైదరాబాద్ - బీజాపూర్ జాతీయ రహదారి రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించి ఏడా దిలో పూర్తి చేస్తామని రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. బుధవారం చేవెళ్లలో రూ.70 లక్షలతో నిర్మించిన పీఏసీఎస్ గోదాం, అలాగే చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి తన సొంత నిధులు రూ.38 లక్షలతో నిర్మిం చిన పీఏసీఎస్ కార్యాలయ భవనంతో పాటు ముడిమ్యాల్ గేట్ నుంచి రావుల పల్లి, మేడిపల్లి గ్రామం వరకు రూ.24కో ట్లతో వేయనున్న రోడ్డు నిర్మాణ పను లను మంత్రి ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ విప్ పట్నం మహేం దర్‌రెడ్డి, మాజీ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇన్‌చార్జి భీంభరత్‌లు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి మాట్లాడుతూ... పోలీస్ అకాడమీ నుంచి మన్నెగూడ వరకు 46 కిలోమీ టర్ల మేర హైవే రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ మేగా కృష్ణారెడ్డిని ఇప్పటికే ఆదేశించామన్నారు. ఈ విషయంపై మరోమారు కేంద్ర

మిగతా 8వ పేజీలో...


చేవెళ్లలో పీఏసీఎస్ గోదాంను ప్రారంభిస్తున్న మంత్రి కోమటిరెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్

అభివృద్ధిలో వెనుకబడిన జిల్లా : గడ్డం ప్రసాద్‌కుమార్

గత బీఆర్ఎస్ పాలనలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధి పరంగా వెనుకబడిందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ పదేళ్లలో రూ.7 లక్షల కోట్లు అప్పు చేశాడన్నారు. దానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీనెల వడ్డీలు కడుతుందన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బోళా శంకరుడని.. ఏది అడిగినా ఇస్తాడని చెప్పారు. ఈ నెల 26వ తేదీ నుంచి రైతు భరోసా అందజేస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం కొండలకు, గుట్టలకు, రైతుబంధు ఇచ్చి రూ. 25672 కోట్లు వృధా చేసిందని ఆరోపించారు.

అనుమతి లేకుండా క్లినిక్‌లు నడపొద్దు

షాద్‌నగర్ రూరల్, జనవరి 8(ఆంధ్రజ్యోతి): అర్హత, అనుమతి లేకుండా క్లినిక్‌లు నడిపితే చర్యలు తీసుకుం టామని షాద్‌నగర్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో విజ యలక్ష్మి హెచ్చరించారు. ఫరూఖ్‌నగర్ మండలం బూర్గుల, కమ్మదనం గ్రామాల్లో బుధవారం ఆమె పర్య టించారు. కమ్మదనంలో చైత్ర క్లినిక్ బోర్డును తొలగిం చారు. నిర్వాహకుడికి ఫోన్‌చేసి క్లినిక్‌కు సంబంధించిన పత్రాలు తీసుకురావాలని ఆదేశించారు. అలాగే బూర్గు లలో అనుమతి లేకుండా ల్యాబ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. అనుమతి లేకుండా వైద్యం చేస్తే ఉపేక్షిం చేది లేదని హెచ్చరించారు. హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివా సులు తదితరులు ఉన్నారు.

బాల కార్మికులకు విముక్తి

యాచారం, జనవరి 8(ఆంధ్రజ్యోతి): మాల్, యాచారం గ్రామాల్లో పోలీసులు, బాలల హక్కుల పరి రక్షణ విభాగం అధికారులు సంయుక్తంగా బుధవారం పలు దుకాణాల్లో దాడులు నిర్వహించి ముగ్గురు బాల లకు పని నుంచి విముక్తి కల్పించారు. యాచారంలో బైక్‌పాయింట్‌లో పని చేస్తున్న ఓ బాలుడిని పనిలో పెట్టుకున్న మెకానిక్‌పై కేసు నమోదు చేశారు. మాల్‌లో స్టీల్ సిమెంట్ దుకాణంలో పనిచేస్తున్న ఓ బాలుడిని గుర్తించి పని నుంచి తప్పించారు. యజమాని శివపై కేసు నమోదు చేశారు. యాచారంలో బైక్‌మెకానిక్ వద్ద పని చేస్తున్న బాలుడిని పని నుంచి తప్పించారు. యజ మాని రాచకొండ కుమార్‌పై కేసు నమోదు చేశామని సీఐ నర్సింహ్మారావు తెలిపారు. అధికారి ప్రవీణ్‌కుమార్, ఎస్సై సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
ప్రెస్టేన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్- అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్
టి.ఎస్.ఆర్ - కొంపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	మరియు మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
ప్రెస్టేన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్- అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్
టి.ఎస్.ఆర్ - కొంపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	మరియు మీ అభిమాన థియేటర్లలో

ప్రేమజంట ఆత్మహత్యకు కారణమైన వ్యక్తి రిమాండ్



నిందితుడు మహేశ్‌యాదవ్

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): ప్రేమజంటను వేధింపులకు గురిచేసి వారి ఆత్మహత్యకు కారణమైన యువకుడిని ఘట్‌కేసర్ పోలీసులు బుధవారం మధ్యాహ్నం రిమాండ్‌కు తరలించారు. సీఐ పరశురాం తెలిపిన వివరాల ప్రకారం.. పోచారం మున్సిపాలిటీ, మక్తా గ్రామానికి చెందిన చింతపంటి నరేందర్ కూతురు లిఖిత(16), యాదాద్రి జిల్లా, బీబీనగర్ మండలం, జమిలపేట్‌కు చెందిన పర్వతం శ్రీరాం(26) ప్రేమజంటను మక్తా గ్రామానికి చెందిన ముంత మల్లయ్య కుమారుడు మహేశ్‌యాదవ్ అలియాస్ చింటూ(22) డబ్బులు కావాలని వేధింపులకు గురిచేశాడు. దీంతో అతడి వేధింపులు తాలలేక ఆ ప్రేమజంట ఈ నెల 6న ఓఆర్ఆర్ సర్వీసురోడ్డు ఘనాపూర్ సమీపంలో ఎర్టిగా కారులో పెట్రోల్ పోసుకొని నిప్పంటిచుకొని ఆత్మహత్య చేసుకున్నారు. బాధితులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని నిందితుడిని మంగళవారం రాత్రి అరెస్టు చేసి బుధవారం మధ్యాహ్నం రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి



సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న బాధితుడు అశోక్, సీపీఎం నాయకులు

తాండూరు, జనవరి 8(ఆంధ్రజ్యోతి): దుద్యాల మండలం గౌరారం గ్రామానికి చెందిన బోయిని సాయప్ప మరణాంతరం ఆయన కుటుంబ సభ్యులకు కాకుండా వేరే వారికి నిబంధనలకు విరుద్ధంగా పట్టా మార్పిడి చేసిన అప్పటి తహసీల్దార్ ఆనంద్‌రావుపై చర్య తీసుకోవాలని కోరుతూ తాండూరు అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్‌కు బాధితుడు అశోక్‌తో కలిసి సీపీఎం నాయకులు శ్రీనివాస్, చంద్రయ్య ఫిర్యాదు చేశారు. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. అశోక్ కుటుంబానికి సంబంధించి సర్వే 57/2అలో 1 ఎకర 13 గుంటల భూమి సాయప్ప పేరు మీదు ఉండగా ఆయన మరణాంతరం విరాసత్‌ను అతని కుమారుడు అయిన అశోక్ పేరు మీద కాకుండా తహసీల్దార్ ఆనంద్‌రావు ఇతరులకు విరాసత్ చేశారని వివరించారు. ప్రస్తుతం ఆనంద్ రావు పరిగి తహసీల్దార్‌గా కొనసాగుతున్నారని ఈయన ఆస్తి మార్పిడి విషయంలో అవినీతికి పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎలాంటి పంచానామ చేయకుండానే చేసినట్లు పేర్కొంటున్నారని ఆరోపించారు. పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి అప్పటి విరాసత్‌ను రద్దు చేసి తిరిగి సంబంధిత కుటుంబానికి చేయాలని కోరారు.

భగవద్గీత కంఠస్థ పోటీల్లో సాయి సుప్రీత్‌కు బంగారు పతకం



బంగారు పతకం, ప్రశంసాప్రతం అందుకుంటున్న సాయి సుప్రీత్

షాబాద్, జనవరి 8(ఆంధ్రజ్యోతి) : బెంగుళూరు శ్రీ దత్తపీఠం ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన భగవద్గీత కంఠస్థ పోటీల్లో షాబాద్ ధ్యానహిత పాఠశాలకు చెందిన సాయిసుప్రీత్ బంగారు బహుమతి గెలుచుకున్నాడు. విజయవాడలో శ్రీగణపతి సచ్చిదానందస్వామి చేతుల మీదుగా సాయిసుప్రీత్ బంగారు పతకం, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. కాగా, బంగారు బహుమతి గెలుచుకొని ధ్యానహిత పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకుచ్చారని పాఠశాల ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్, సాయిసుప్రీత్‌ను, అతడి తల్లిదండ్రులను అభినందించారు.

ఎస్సీ వర్గీకరణ సాధనకు తరలి రావాలి



మహేశ్వరం, జనవరి 8(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణకోసం సాగే అంతిమ లక్ష్య సాధనలో భాగంగా నిర్వహించే హైదరాబాద్ సదస్సుకు వేలగొంతులు, లక్ష డప్పుల్లతో చీమల దండులా కదం తొక్కాలని ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు రావుగల్ల బాబు మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ మండల బాధ్యులు బక్కని రవి మాదిగ ఆధ్వర్యంలో బుధవారం మహేశ్వరంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు, కార్యకర్తలు డప్పులతో భారీ ర్యాలీ నిర్వహించి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు బక్కని రవి, గణేష్, నర్సింహ, మద్దిలేటి మాదిగ ప్రశాంత్, జంగయ్య పాల్గొన్నారు.

తాండూరులో బాల్కీ గ్యాంగ్ హల్‌చల్



కోణాపూర్‌లో చోరీకి యత్నిస్తున్న బాల్కీ గ్యాంగ్..
(పోలీసులు విడుదల చేసిన ఫొటో)

తాండూరు రూరల్, జనవరి 8, (ఆంధ్రజ్యోతి): తాండూరు మండలంలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన గ్యాంగ్ హల్‌చల్ చేస్తుంది. కర్ణాటక ప్రాంతానికి చెందిన ఈ గ్యాంగ్ తాండూరు నియోజకవర్గంలోని గ్రామా ల్లో వరుస చోరీలకు పాల్పడుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. బుధవారం మండల పరిధిలోని కరన్‌కోట్ పోలీసులు ఈ గ్యాంగ్‌కు సంబంధించిన ఫొటోలు, వీడియోలు విడుదల చేశారు. ఈ నెల 1న తాండూరు మండలం కోణాపూర్‌లో నాలుగు ఇళ్లల్లో చోరీ జరిగిన విషయం తెలిసిందే. ఈ చోరీల వెనుక కర్ణాటకకు చెందిన బాల్కీ గ్యాంగ్ ఉన్నట్లు నిర్ధారించారు. మొత్తం నలుగురు ఉండే గ్యాంగ్ తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేసుకొని చోరీలకు పాల్పడతారని గుర్తించారు. చోరీ చేయాల్సిన గ్రామానికి సమీపంలో ఏదో ఒక ప్రాంతంలో రాత్రిపూట బసచేసి చోరీలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. వచ్చిన పని ముగిశాక అక్కడి నుంచి వెళ్లిపోతారని తెలిపారు. తాండూరు మండలం కోణాపూర్‌లో చోరీలకు పాల్పడినట్లు గుర్తించామని, కోణాపూర్‌తో పాటు తాండూరు మండలం ఖాంజాపూర్, యాలాల మండలం కోకట్ గ్రామ శివారులో సంచరినట్లు చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఈ గ్యాంగ్ గురించి ఏమైనా సమాచారం తెలిస్తే తాండూరు డీఎస్పీ(87126 70017), తాండూరు రూరల్ సీఐ(87126 70051), టౌన్ సీఐ (87126 70049), కరన్‌కోట్ ఎస్ఐ (87126 70052), యాలాల ఎస్ఐ (87126 70054), పెద్దేముల్ ఎస్ఐ (87126 70053), బషీరాబాద్ ఎస్ఐ (87126 70055)లను సంప్రదించాలని కోరారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



మాట్లాడుతున్న ఏసీపీ వెంకట్ రెడ్డి

మేడ్చల్ టౌన్, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ ఏసీపీ వెంకటరెడ్డి కోరారు. బుధవారం మేడ్చల్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. మేడ్చల్ పరిధిలో గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం ఐదు ప్రమాదాలు ఎక్కువ జరిగాయన్నారు. జాతీయ రహదారి పనులు కొనసాగుతున్నందున ట్రాఫిక్ సమస్యతో ప్రమాదాలు జరిగాయన్నారు. వాహనాలు నడిపే వారు రాంగ్ రూట్‌లో ప్రయాణించరాదని, హెల్మెట్ ధరించాలని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపొద్దని సూచించారు. ట్రిపుల్‌రైడింగ్, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. ప్రమాదాల నివారణకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. నిబంధనలు అతిక్రమించే జరిమానా, శిక్ష తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ సీఐ హనుమాన్ గౌడ్ పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

బొంరాస్‌పేట్, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు సూర్యనాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ బొంరాస్‌పేట్ మండలంలోని గ్రామాలు, తండాల్లోని ఏకోపాధ్యాయ పాఠశాలలకు ఉపాధ్యాయులు సమయానికి హాజరు కాకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై పలుమార్లు విద్యాధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదన్నారు. మారుమూల గ్రామాల్లో ఉన్న పాఠశాలలపై డీఈవో, ఎంఈవోల పర్యవేక్షణ లేకపోవడంతో ఉపాధ్యాయులు విధులకు ఎగనామం పెడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో శంకర్‌నాయక్, రాజునాయక్, కేశవులు, అనిల్ ఉన్నారు.

సహకార సంఘాన్ని సద్వినియోగం చేసుకోవాలి



సహకార సంఘం కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మూడుచింతలపల్లి, జనవరి 8, (ఆంధ్రజ్యోతి): మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ పరిధిలో నాబర్డ్ నిధులు రూ. 94.25 లక్షలతో నిర్మించిన రైతు వ్యవసాయ సహకార సంఘం నూతన భవనాన్ని ఎమ్మెల్యే మల్లారెడ్డి డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్ మధుకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన భవన నిర్మాణానికి కృషి చేసిన శామీర్‌పేట్ సొసైటీ ఛైర్మన్ మధుకర్‌రెడ్డితో పాటు పాలకమండలిని అభినందించారు. రైతులు సొసైటీ ద్వారా వచ్చే లబ్ధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు ఇళ్లు కట్టుకోవాలన్నా, భూమి కొనుగోలు చేయాలన్నా, వారి పిల్లల చదువులకు కూడా సొసైటీ నుంచి సబ్సిడీలో లోన్లు తీసుకోవచ్చన్నారు. అప్పులో ఉన్న సొసైటీని డీసీఎంఎస్ వైస్‌ఛైర్మన్ మధుకర్‌రెడ్డి, పాలకమండలి కృషితో రూ.60 లక్షల వరకు లాభాల్లోకి తీసుకురావడం గొప్ప విషయమన్నారు. సొసైటీ ద్వారా వచ్చే స్కీముల గురించి రైతలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ కృష్ణారెడ్డి, డీసీసీబీ ఛైర్మన్ సత్తయ్య, ఏఎంసీ ఛైర్మన్ నర్సింహులు, శామీర్‌పేట్ సొసైటీ వైస్ ఛైర్మన్ ఐలయ్య, డైరెక్టర్లు భూమిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భిక్షపతి, బావుసింగ్, లక్ష్మీనర్సింహులు, విష్ణు, సుదర్శన్, చంద్రకళ మాజీ సర్పంలు అంజనేయులు, రవి, హరిమోహన్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ హరికమురళీగౌడ్, మాజీ వైస్‌ఎంపీపీ శ్రీనావాస్‌రెడ్డి, నాయకులు నర్సింహులు, జగ్నాథం, రైతులు పాల్గొన్నారు.

పరిగి అభివృద్ధికి భారీగా నిధులు



పరిగిలో మాట్లాడుతున్న డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎన్.రామకృష్ణ

పరిగి, జనవరి 8(ఆంధ్రజ్యోతి): పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి కృషితో పరిగి అభివృద్ధిలో పరుగులు పెడుతోందని డీసీసీ ప్రధాన కార్యదర్శి నాగులపల్లి రామకృష్ణ అన్నారు. బుధవారం సాయంత్రం పరిగిలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో జిల్లాలోనే పరిగి అభివృద్ధికి ఎక్కువ నిధులు తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యేకే దక్కిందన్నారు. పరిగి కేంద్రం నుంచి రహదారుల సంబంధాలపై దృషి పెట్టారని చెప్పారు. పరిగి-షాద్‌నగర్, పరిగి-వికారాబాద్‌ల వరకు నాలుగు లేన్ల రోడ్ల నిర్మాణాల కోసం సీఎంను ఒప్పించి రూ.340 కోట్లు మంజూరు చేయించారన్నారు. ఆరు గ్యారంటీలు విజయవంతంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. పరిగి ఆస్పత్రికి రూ.26 కోట్లు పట్టణ అభివృద్ధికి రూ.25 కోట్లు, తాగునీటి వసతికోసం రూ.16 కోట్లు తీసుకువచ్చినట్లు తెలిపారు. గడిసింగాపూర్ నుంచి రంగారెడ్డిపల్లి వరకు రూ.100 కోట్లతో రోడ్డు విస్తరణ పనులకు టెండర్ పిలిచినట్లు చెప్పారు. 24గంటలు పరిగి అభివృద్ధినితపించే రామ్మోహన్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. సమావేశంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నసీమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా బీఎంఆర్ కప్ పోటీలు

- ప్రారంభించిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి
- పోటీలకు హాజరైన 2,100 మంది క్రీడాకారులు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు/యాలాల, జనవరి 8, (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో ఉండే విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన యాలాల మండల పరిధిలోని గౌతమి మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన తాండూరు నియోజకవర్గ స్థాయి ఎమ్మెల్యే, బీఎంఆర్ కప్పు క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలకు తాండూరు నియోజకవర్గానికి చెందిన మొత్తం 50జిల్లా పరిషత్ పాఠశాలలకు చెందిన 2100 విద్యార్థులు పాల్గొన్నారు. మొదట క్రీడాజ్యోతి వెలిగించి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పోటీలు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడా పోటీల్లో రాణించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్రీడలను ఎంతో ప్రోత్సహిస్తున్నారన్నారు. గత పాలకులు తాండూరు నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని, కనీసం నియోజకవర్గ స్థాయిలో పోటీలు పెట్టలేదని ఆరోపించారు. సంవత్సరంలోగా తాండూరులో స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. నాలుగు రోజులపాటు కొనసాగే పోటీల్లో ప్రతి ఒక్కరూ ఆసక్తిగా పాల్గొని విజయం సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కప్ ఆర్గనైజర్ సుధాకర్ రెడ్డి, గౌతమి పాఠశాల కరస్పాండెంట్ షైపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పరిమళ, ఏఎంసీ చైర్మన్ బాల్‌రెడ్డి, యాలాల పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ కొండల్‌రెడ్డి, నాయకులు సంగెం హన్మంతు, రవి.మురళి, ఉపాధ్యాయులు, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఖోఖో ఆడుతున్న క్రీడాకారులు



పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్

ఏడాదిలోగా మినీ స్టేడియం పనులు పూర్తి

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

చౌదరిగూడ, జనవరి 8(ఆంధ్రజ్యోతి): రాజకీయాలకతీతంగా కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండలాల అభివృద్ధికి సహకారం అందించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొందుర్గులో మినీ స్టేడియం నిర్మాణ పనుల కోసం నిధులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. బుధవారం కొందుర్గు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కేపీఎల్ ప్రీమియర్ లీగ్ సీజన్-5 క్రికెట్ పోటీలను తెలంగాణ ఒలంపిక్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ విజయ్‌కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మినీ స్టేడియం నిర్మాణ పనుల కోసం నిధులు మంజూరయ్యాయని అన్నారు. పరిగి-షాద్‌నగర్ ఫోర్‌లేన్ రోడ్డు పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కృష్ణారెడ్డి, శ్రీశైలం, శ్రీధర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, వివిధ పార్టీల నాయకులు బోయ శంకర్, కేకే, రాములుగౌడ్, నరేందర్, రఘునాథ్‌గౌడ్, చంద్రశేఖర్, మల్లేష్ గౌడ్, యాదయ్య, రామకృష్ణ, వాసురీ, అర్జున్ పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

తలకొండపల్లి: మండల కేంద్రంలో తలకొండపల్లి ప్రీమియర్ లీగ్ సీజన్-3 క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పోటీలను ప్రారంభించారు. నారాయణ రెడ్డి మాట్లాడుతూ క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గీతా నర్సింహ, పీసీసీ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కాసు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా, మండల నాయకులు అంజయ్య, రవీందర్ యాదవ్, అజీమ్, గుజ్జల మహేశ్, భగవాన్ రెడ్డి, డిగ్రీ కృష్ణ, నరేశ్, డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

చేవెళ్ల: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని షాబాద్ సీఐ కాంతారెడ్డి, చేవెళ్ల ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలోని వివేకానంద జూనియర్ కళాశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించగా సీఐ ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులున్నారు.

ఫోర్త్‌సిటీ రోడ్డు భూసేకరణపై బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల వాగ్వాదం

- రైతులతో అధికారుల మీటింగ్
- నాయకుల జోక్యంతో సమావేశం వాయిదా

కందుకూరు, జనవరి 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఫోర్త్‌సిటీ వరకు వేసే రోడ్డు కోసం భూసేకరణపై డివిజన్ స్థాయిలో ఏర్పాటు చేసిన సమావేశంలో గందరగోళం చోటుచేసుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి నియోజకవర్గాలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి నిశ్చయించారు. ఈమేరకు మహేశ్వరం నుంచి ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి వరకు చేపట్టనున్న 330 ఫీట్ల రోడ్డు వేసే క్రమంలో భూములు కోల్పోతున్న రైతులతో బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. దీనికి మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కూడా వచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య కొంతసేపు వాగ్వాదం, తోపులాట జరిగింది. భూములు కోల్పోతున్న రైతులకు ఆర్డీవో కార్యాలయం నుంచి ముందస్తు సమాచారం ఇవ్వడం లేదని బీఆర్ఎస్ నాయకులు తెలిపడంతో.. ఆర్డీవో మరోసారి రైతులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈమేరకు ఇరువర్గాల నాయకులు శాంతించి వెనుదిరిగారు.

మహానగరంగా మహేశ్వరం : కేఎల్లార్

రాబోయే రెండేళ్లలో మహేశ్వరం నియోజకవర్గానికి మహర్దశ పట్టనుందని, మహానగరంగా మారేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఆర్డీవో ఆఫీసులో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర



నేతలతో మాట్లాడుతున్న అధికారి రాజు

ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని, రావిరాల ఓఆర్ఆర్ ఎగ్జిట్ 13 నుంచి కందుకూరు మండలం బేగరికంచ వరకు 450 ఎకరాల భూమిని సేకరించి 330 ఫీట్ల వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. దాంతో వందేళ్ల వరకు ట్రాఫిక్ సమస్య ఉండదని, ఈ విషయంలో ప్రతిపక్షాల మాయమాటలు నమ్మవద్దన్నారు. 2013 జీవో ప్రకారం భూములు కోల్పోతున్న రైతులకు 2013 ప్రకారం మార్కెట్ రేటు ప్రకారం మూడు రెట్లు పరిహారం ఇవ్వనున్నట్లు తెలిపారు. దీంతోపాటు మరో 25శాతం ఎక్కువ పరిహారం ఇవ్వడానికి సీఎం కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ రాజు, తహసీల్దార్ గోపాల్, సీఐ సీతారాం, ఎస్సై సైదులు, పీసీసీ సభ్యుడు భాస్కర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ జంగారెడ్డి, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీనర్సింహరెడ్డి, డిల్లీ గణేష్, డిల్లీ శ్రీధర్, ఈర్లపల్లి శ్రీకాంత్, ఇ.భూపాల్‌రెడ్డి, జంగారెడ్డి, రాణాప్రతాప్‌రెడ్డి, నర్సింహచారి పాల్గొన్నారు.

30 కేజీల గంజాయి పట్టివేత



నిందితుడితో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది

తాండూరు, జనవరి 8(ఆంధ్రజ్యోతి): బస్తాల్లో నింపి గుట్టుచప్పుడు కాకుండా రైల్లో గంజాయిని తరలిస్తున్న వ్యక్తి ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడ్డాడు. తాండూరు రైల్వే స్టేషన్‌లో అతని నుంచి 30 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.7.50 లక్షలు ఉంటుందని ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు. తాండూరు మీదుగా హైదరాబాద్ వెళ్లే కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో తాండూరు రైల్వే స్టేషన్‌లో ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఓ సమయంలో ఒడిశాకు చెందిన శిబిరామ్ స్వాన్ అనే వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో బ్యాగులను సోదా చేశారు. బ్యాగులో 12 కిలోల ఎండు గంజాయిని గుర్తించారు. అతన్ని విచారించి మరో బ్యాగులో 18 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. తాండూరులో ఓ వ్యక్తికి గంజాయిని అందించేందుకు వచ్చి పట్టుబడ్డారని ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. 30 కిలోల గంజాయి విలువ రూ. 7.50లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. ఎక్సైజ్ జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ బృందం ప్రతినిధులు శ్రీనివాస్‌రెడ్డి , ప్రేమ్ కుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ బీబీ కమలహాసన్‌రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయ భాస్కర్ సిబ్బందిని అభినందించారు.

వాహనాదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి



మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ

చేవెళ్ల, జనవరి 8(ఆంధ్రజ్యోతి): వాహనాదారులు ట్రాఫిక్‌రూల్స్ తప్పనిసరిగా పాటించాలని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ తెలిపారు. రోడ్డు భద్రతపై బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలో ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ వాహనాదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించి డ్రైవ్ చేయాలని, రోడ్లపై వాహనాలను పార్క్ చేయవద్దన్నారు. మార్నింగ్‌వాక్‌కు వెళ్లేవారు వీలైనంత వరకు జాతీయ రహదారులు ఉపయోగించరాదన్నారు. చేవెళ్ల ట్రాఫిక్ సీఐ వెంకటేశం, ఏఎస్సైలు అశోక్, చందర్‌నాయక్, పాఠశాలల ప్రిన్సిపాల్లు, ట్రాఫిక్ పోలీస్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

అలరించిన ఒగ్గు విన్యాసాలు

- ముగిసిన ఒగ్గుడోలు శిక్షణ శిబిరం
- హాజరైన ఎమ్మెల్యే



యాలాల, జనవరి 8, (ఆంధ్రజ్యోతి): ఒగ్గు అంటే శివుని చేతిలో ఢమరుకమని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర భాషా సంస్కృతిక శాఖ, మల్లికార్జున ఒగ్గు కళా సేవా సమితి ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఎన్కెపల్లిలో 21 రోజుల పాటు ఒగ్గుడోలు శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు. బుధవారం ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఒగ్గు కళాకారులు తమ విన్యాసాలతో ఆకట్టుకున్నారు. డోలు వాయిస్తూ కళాకారాలు వేసిన విన్యాసాలు అలరించాయి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం హైదరాబాద్ రోడ్డు మార్గం పక్కన ఎకరం స్థలం కురుమ సంఘానికి ఇస్తామన్నారు. ఆ స్థలంలో కురుమ సంఘం భవన నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఒగ్గుడోలు శిక్షణ పొందిన కళాకారులకు రాష్ట్ర స్థాయిలో ప్రదర్శించే అవకాశం కల్పించేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

బస్సు బంద్.. విద్యార్థుల ధర్నా

గంటపాటు ట్రాఫిక్‌జామ్



రోడ్డుపై రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

పెద్దేముల్, జనవరి 8(ఆంధ్రజ్యోతి): జనగాం గ్రామానికి చెందిన విద్యార్థులు, వారి తల్లితండ్రులు బుధవారం మంబాపూర్ గ్రామంలో ధర్నా నిర్వహించారు. రోడ్డుపై బైఠాయించారు. పోలీసుల హామీతో విరమించారు. పెద్దేముల్ మండలం జనగాం గ్రామానికి సమయానుకూలంగా రోజూ ఉదయం, సాయంత్రం ఆర్టీసీ బస్సు సర్వీస్ నడుస్తుంది. గ్రామ సమీపంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ కారణంగా అక్కడ బురదగా మారింది. వారం క్రితం ఆ బురదలో బస్సు దిగబడింది. దీంతో ఆర్టీసీ అధికారులు బస్సు సర్వీసు నిలిపివేశారు. దీంతో విద్యార్థులు పాఠశాల, కళాశాలలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఆర్టీసీ డీఎంతో గ్రామస్థులు మాట్లాడితే మీరెవరు బస్సు దిగబడినపుడు సహకరించలేదని, అందుకోసం తాము బస్సు సర్వీసును నిలిపివేశామని చెప్పినట్లు గ్రామస్థులు పేర్కొంటున్నారు. పైప్‌లైన్ లీకేజీతో బురదగా మారిన చోట మరమ్మతులు చేశామని, ఇపుడు ఎలాంటి ఇబ్బందులు లేవని చెప్పినా అధికారులు బస్సు వేయడం లేదని వాపోయారు. బస్సు సర్వీలు లేక మంబాపూర్ వరకు నడుచుకుంటూ వెళ్లి అక్కడి నుండి బస్సులు వెలుతుంటే పాఠశాల, కళాశాల సమయం దాటిపోతోందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులకు మొరపెట్టుకున్నా వారం రోజుల నుండి బస్సు వేయడం లేదని, అందువల్ల తాము ధర్నాకు దిగామని విద్యార్థులు పేర్కొన్నారు. తాండూరు-హైదరాబాద్ రోడ్డుపై విద్యార్థులు వారితల్లితండ్రులతో కలిసి రాస్తారోకో చేయడంతో ఆరోడ్డులో సుమారు గంటపాలు రవాణా వ్యవస్థ స్థంభించిపోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు మంబాపూర్ గ్రామానికి చేరుకుని విద్యార్థులు వారితల్లితండ్రులతో మాట్లాడారు. తాము ఆర్టీసీ డీఎంతో మాట్లాడి గ్రామానికి బస్సువచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.



డైరీ ఆవిష్కరిస్తున్న కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సీజీరెడ్డి

కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి

ఘట్‌కేసర్, జనవరి 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఏ గ్రేడ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సీజీ రెడ్డి అన్నారు. బుధవారం మంగళవారం రాత్రి పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలోని ఎస్‌బీఆర్ గార్డెన్‌లో జరిగిన ఏ గ్రేడ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు మహేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంట్రాక్టర్లలందరూ ప్రభుత్వం తీసుకున్న వెండర్ విధానానికి కట్టుబడి ఉండాలని సూచించారు. ప్రతి కాంట్రాక్టర్ రాష్ట్రంలోగాని జిల్లాలో గాని సభ్యత్వం పొంది ఉండాలన్నారు. ప్రధానంగా వెండ్ విధానంలో ఉన్న లోటుపాట్లను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందులోని లోపాలను సవరించాలని అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయినా వారు దృష్టి సారించడం లేదన్నారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తీర్మానించారు. కార్యక్రమంలో రాష్ట్రప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డు మాజీ సభ్యుడు నక్క యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్, కోశాధికారి కనకాచారి, ఉపాధ్యక్షుడు ప్రదీప్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ నరేందర్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నామిని వెంకటేశ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నాగయ్య, పుల్లారావు, సత్యనారాయణ, మహేశ్‌రెడ్డి, ఆయా జిల్లాల కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

శంషాబాద్, జనవరి 8(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీతో పాటు మండలంలోని చౌదరిగూడకు చెందిన టీఆర్ఎస్ కార్యకర్తలు బుధవారం ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. మాజీ వార్డుసభ్యురాలు జయమ్మ ఆధ్వర్యంలో పలువురు మహిళలు, యువకులు పార్టీలో చేరారు. ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్రంలో సమర్థవంతమైన పాలన అందిస్తుందన్నారు. ఈ విషయం గుర్తించే టీఆర్ఎస్ నుంచి మహిళలు, యువకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని చెప్పారు. పార్టీలో చేరిన కార్యకర్తలందరూ పార్టీ అభ్యున్నతికి కృషిచేస్తూ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఎక్కువ సంఖ్యలో గెలిపించాలని కోరారు. తాళ్ల జయమ్మ, ఎస్.శ్యామల, బేబి, మంజుల, చంద్రకళ, లావణ్య, అండాలు, అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

కంటి జబ్బులను నిర్లక్ష్యం చేయొద్దు

షాబాద్, జనవరి 8(ఆంధ్రజ్యోతి): కంటి జబ్బులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యంగా ఉండాలని కుర్వగూడ మాజీ సర్పంచ్ బుయ్యని సంధ్యారాణి మల్లిఖార్జున్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని కుర్వగూడలో బుధవారం షాద్‌నగర్‌కు చెందిన అగర్వాల్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 50 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వారు మాట్లాడుతూ కంటి జబ్బులను నిర్లక్ష్యం చేస్తే జీవితం అంధకారం అవుతుందన్నారు. వైద్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్రాంతి తర్వాత బీజాపూర్ హైవే విస్తరణ

(5వ పేజీ తరువాయి)

మంత్రి నితిన్ గడ్కరితో మాట్లాడుతానని తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గంలోని ఆర్అండ్‌బీ లింక్ రోడ్లను రూ.60 కోట్లతో అభివృద్ధి చేస్తామన్నారు.



మంత్రి కోమటిరెడ్డికి వినతిపత్రం అందజేసిన మధుసూదన్‌రెడ్డి

పథకాలను వినియోగించుకోవాలి

● ప్రభుత్వ విప్ మహేందర్‌రెడ్డి

సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ మహేందర్‌రెడ్డి తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గంలోని రోడ్లు అభివృద్ధి చేయాలని మంత్రి కోమటిరెడ్డికి సూచించారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిధులివ్వండి

● ఎమ్మెల్యే యాదయ్య

నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని, హైదరాబాద్-బీజాపూర్ రోడ్డు పనులు వేగంగా జరిగేలా చూడాలని మంత్రి కోమటిరెడ్డిని ఎమ్మెల్యే కాలె యాదయ్య కోరారు. అనంతరం రావులపల్లి గ్రామం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు సత్యనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, డీసీసీ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహరెడ్డి, మాజీ అధ్యక్షుడు వెంకట్‌స్వామి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నక్క బుచ్చిరెడ్డి, ఏఎంసీ చైర్మన్లు పెంటయ్యగౌడ్, సురేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు వీరేందర్‌రెడ్డి, మాణెయ్య, వసంతం, దర్శన్, రాజుగౌడ్, జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సమతారెడ్డి, సరితారెడ్డి, శైలజాఆగిరెడ్డి, రాములు, స్వరూప, మల్లేష్, రాములు, మధుసూదన్ గుప్తా, గోపాల్‌రెడ్డి, లావణ్యశంకర్, భీమయ్య, ప్రభాకర్, రాంచంద్రయ్య, శ్రీనివాస్, రమేశ్‌గౌడ్, పాండు, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

షాబాద్ : గ్రామీణప్రాంత రోడ్లకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల పర్యటనలో భాగంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి ఆయన్ను కలిశారు. షాబాద్ మండలంలోని అంతారం స్టేజీ నుంచి బోడంపహాడ్, మన్‌మర్రి, అప్పారెడ్డిగూడ మీదుగా పరిగి రోడ్డుకు కలిసే వరకు 9 కిలోమీటర్లు పీడబ్ల్యూడీ రోడ్డు పెద్ద పెద్ద గుంతలతో ప్రమాదకరంగా మారిందని మంత్రికి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దానిని ఆర్అండ్‌బీలోకి మార్చి బీటీ రోడ్డు వేయాలని మంత్రికి వివరించారు. మంత్రి స్పందిస్తూ త్వరలోనే బీటీ రోడ్డు పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు.

బాబోయ్.. ఇదేం దారి?

(5వ పేజీ తరువాయి)

చెందిన అనేక గ్రామాల ప్రజలు ఈ రోడ్డు మీదుగానే కల్వకుర్తి పట్టణానికి వెళ్తుంటారు. పాడైన రోడ్డుతో ప్రజలు నరకయాతన పడుతున్నారు. రోడ్డు నిర్మాణ సమయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం, యంత్రాలతో కాకుండా కూలీల ద్వారా చేపట్టడం, నిర్వహణ లోపంతో రోడ్డు పూర్తిగా దెబ్బతింది. పోలెపల్లి గేటు నుంచి మంగళికుంట తండా వరకు బీటీ రోడ్డు ఆధునికీకరణకు 2023లో అప్పటి ప్రభుత్వం రూ. 64 లక్షలు మంజూరు చేసింది. టెండర్ నిర్వహించిన కాంట్రాక్టర్లు ముందుకు రాక నేటికీ పనులు మాత్రం ప్రారంభం కాలేదు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి పాడైన రోడ్డును మరమ్మతు చేసి ఆధునికీకరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు మరమ్మతుకు ప్రభుత్వం చర్యలు



పోలెపల్లి గేటు నుంచి మంగళికుంట తండా వరకు 3 కిలోమీటర్ల బీటీ రోడ్డు మరమ్మతుకు గత ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేశారు. నిధులు విడుదల కాకపోవడంతో పనులు చేపట్టలేదు. ఇటీవల దీని గురించి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకుపోయాం. నిధుల మంజూరుకు ఎమ్మెల్యే ప్రభుత్వానికి నివేదించడం జరిగింది.

- కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పోలెపల్లి

ఆదాయాన్ని పెంచడమే ప్రభుత్వ లక్ష్యం



గీతా నర్సింహను సన్మానిస్తున్న నాయకులు

ఆమనగల్లు, జనవరి 8(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఆమనగల్లు మార్కెట్ చైర్‌పర్సన్ యాట గీతా నర్సింహ అన్నారు. అందుకనుగుణంగా మార్కెట్ ఆదాయాన్ని పెంచి రైతుల శ్రేయస్సుకు పాటుపడేలా మిల్లర్లు ప్రభుత్వం నిబంధనలకు లోబడి నడుచుకోవాలని కోరారు. ఆమనగల్లు మార్కెట్ కార్యాలయంలో బుధవారం మార్కెట్ చైర్‌పర్సన్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన గీతా నర్సింహకు అభినందన, సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గీతను పూలమాలలు, శాలువాలతో అసోసియేషన్ నాయకులు సత్కరించారు. మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంజయ్య, నాయకులు కండె పాండురంగయ్య, దోనాదుల సత్యం, అనిల్, రామకృష్ణ, సుమన్, కృష్ణయ్య, కరుణాకర్, రాము, విష్ణువర్ధన్, శ్రీనివాస్, బాస్కర్, సత్యం, యాదయ్య, వెంకటయ్య, ప్రకాశ్, మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా దేవేందర్

కేశంపేట, జనవరి 8(ఆంధ్రజ్యోతి) పాపిరెడ్డిగూడకు చెందిన దండుగుల దేవేందర్‌ను తెలంగాణ వడ్డెర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. బుధవారం షాద్‌నగర్‌లోని వడ్డెర సంఘం కార్యాలయంలో దేవేందర్‌కు నియామకపత్రం అందించారు. వడ్డెర కులస్తుల సమస్యలపై పోరాటం చేస్తానని ఆయన పేర్కొన్నారు. హన్మంతు, డేరంగుల యాదయ్య, పల్లపు శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



నియామకపత్రం ఇస్తున్న నాయకులు

పార్కు స్థలాల పరిరక్షణకు చర్యలు

● మున్సిపల్ చైర్మన్ నరేందర్

షాద్‌నగర్ అర్బన్, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ మున్సిపాలిటీలోని పార్కు స్థలాల పరిరక్షణకై ప్రతిపాదనలు పంపిస్తున్నట్లు చైర్మన్ నరేందర్ తెలిపారు. బుధవారం 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ షాద్‌నగర్ మున్సిపాలిటీలో 150 వరకు ప్రభుత్వ స్థలాలున్నాయని, షాద్‌నగర్ జీపీగా ఉన్నప్పటి నుంచి కేటాయించిన 5శాతం, 10 శాతం స్థలాలు కొన్ని కబ్జాకు గురవుతున్నాయని తెలిపారు. పరిగి రోడ్డు, హాజీపల్లి రోడ్లలో ఉన్న మున్సిపాలిటీ స్థలాలపై తప్పుడు డాకుమెంట్లను సృష్టించి, స్థలాలను కబ్జా చేయాలనే ప్రయత్నాలను తిప్పికొట్టామని, భగీరథ కాలనీ, న్యూసిటీ కాలనీ, రాజీవ్‌నగర్ కాలనీలోని స్థలాలను కబ్జా చేయడానికి యత్నిస్తున్నారని, వాటిపై చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

జీతాలు మహాప్రభో..!

(5వ పేజీ తరువాయి)

ఆఫీస్ సబార్డినేట్స్, నైట్ వాచ్‌మెన్‌లు 76 మంది పనిచేస్తున్నారు. వీరందరికీ గత నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించక పోవడంతో నిస్సహాయక స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. వికారాబాద్ జిల్లాలో కొన్ని మోడల్ స్కూళ్లలో 8 నెలలుగా జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి. బయట అప్పులు చేసి కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. అధికారుల వద్దకు వెళ్లి వారి సమస్యలను చెప్పుకుందామనుకుంటే కసురుకుంటున్నారని వాపోతున్నారు. ముఖ్యంగా ఏజెన్సీ, అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా నెలల తరబడి జీతాలు పేరుకుపోతున్నాయంటున్నారు. ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి నేరుగా ప్రతినెలా ప్రభుత్వం చెల్లించాలని కోరుతున్నారు.

కుటుంబ పోషణ భారంగా ఉంది



మోడల్ స్కూల్‌లో 11 సంవత్సరాలుగా పనిచేస్తున్నాను. ఎన్నడూ జీతాలు ఆగలేదు. నాలుగు నెలల నుంచి వేతనాలు రావడం లేదు. దీంతో కుటుంబ పోషణ భారంగా మారింది. హౌస్ రెంట్ చెల్లించాలంటే ఇబ్బందిగా ఉంది. త్వరగా జీతాలు ఇవ్వాలి.

- హేమలత, కంప్యూటర్ ఆపరేటర్, షాబాద్ మోడల్ స్కూల్, రంగారెడ్డి జిల్లా

అధికారులు, ఏజెన్సీ నిర్లక్ష్యం వల్లే...



ప్రభుత్వం బడ్జెట్ రిలీజ్ చేసినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం, ఏజెన్సీల తప్పిదం వల్ల ఔట్ సోర్సింగ్ సిబ్బందికి 4 నెలల నుంచి జీతాలు అందడం లేదు. చాలీచాలని వేతనాలతో విధులు నిర్వర్తించే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతినెలా ఒకటో తేది వరకు జీతాలు ఇచ్చేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి. ఏజెన్సీల ద్వారా కాకుండా ఉద్యోగులకు ప్రభుత్వమే జీతాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి.

- అంజనేయులు, మోడల్ స్కూల్ పీడీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

8 నెలలుగా జీతాలు లేవు



గత సంవత్సరం మే నుంచి జీతాలు రావడం లేదు. 8 నెలల నుంచి జీతాలు లేకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారింది. అధికారులు స్పందించి వెంటనే జీతాలు ఇచ్చి ఆదుకోవాలి. పిల్లల ఫీజు, కుటుంబానికి అవసరమైన సరుకులకు ఇబ్బందిగా మారింది. అధికారులు స్పందించాలి. త్వరగా జీతాలు ఇప్పించాలి.

- భిక్షమయ్య, అటెండర్, పూడూరు మోడల్ స్కూల్

మెరుగైన వసతుల కల్పనే ధ్యేయం



ఆమనగల్లు : పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

ఆమనగల్లు, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు మెరుగైన వసతుల కల్పనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వ పరంగా తోడ్పాటునందిస్తానన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ 15 వార్డులో రూ.83 లక్షలతో చేపట్టే అంతర్గత మురుగు కాల్వలు, సీసీ రోడ్ల నిర్మాణానికి బుధవారం చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మార్కెట్ చైర్‌పర్సన్ గీతా నర్సింహ, కమిషనర్ వసంతలతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి శంకుస్థాపన చేశారు. మున్సిపల్ పాలకవర్గం ఎమ్మెల్యేను సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాల పెంపే ధ్యేయంగా ప్రభుత్వం పథకాలు రూపొందించి అమలు చేస్తుందన్నారు. నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి రూ.295 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. కౌన్సిలర్లు కృష్ణ, విక్రమ్‌రెడ్డి, జ్యోతినర్సింహ, విజయ్‌కృష్ణ, కృష్ణయాదవ్, ఝాన్సీశేఖర్, దివ్యశ్రీకాంత్, చెన్నకేశవులు, సుజాతరాములు, లక్ష్మణ్, యాదమ్మశ్రీశైలంయాదవ్, రాధమ్మవెంకటయ్య, సోనజయరామ్, కృష్ణయాదవ్, ఏఎంసీ వైస్‌చైర్మన్ భాస్కర్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జగన్, పట్టణాధ్యక్షుడు మానయ్య, బీజేపీ పట్టణాధ్యక్షుడు శ్రీకాంత్‌సింగ్, మార్కెట్ డైరెక్టర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి కల సాకారం

కడ్తాల్ : ఇందిరమ్మ పథకం ద్వారా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కాల సాకారం చేస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌజ్ నిర్మాణానికి ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గీతా నర్సింహ, వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో సుజాత, తహసీల్దార్ ముంతాజ్‌లతో కలిసి ఎమ్మెల్యే నారాయణరెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం అసంపూర్తిగా నిలిచిపోయిన ఎంపీడీవో కార్యాలయ భవన నిర్మాణం పనులను ఆయన పరిశీలించారు. పనుల పూర్తికి అవసరమైన నిధులు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయిస్తాని హామీ ఇచ్చారు. మైసిగండిలో నివాస గృహాల మీదుగా ఉన్న ప్రమాదకర విద్యుత్ లైన్ లను తొలగించాలని ఎమ్మెల్యేకు గ్రామస్థులు వినతి పత్రం అందజేశారు. గృహనిర్మాణ శాఖ డీఈ సురేశ్, ఏఈ శ్రీనివాస్, కార్యదర్శి అల్లాజీ, ఎంపీవో, మాజీ సర్పంచ్ లు వేణుగోపాల్, శేఖర్‌గౌడ్, డీసీసీ ప్రధా కార్యదర్శి బీక్యనాయక్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంపై దాడి హేయం



ఆమనగల్లులో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

షాద్‌నగర్ అర్బన్, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర శాఖ కార్యాలయంపై జరిగిన దాడిని నిరసిస్తూ ఆ పార్టీ నాయకులు బుధవారం షాద్‌నగర్ చౌరస్తాలో రాస్తారోకో చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. యువమోర్చా రాష్ట్ర నాయకుడు ప్యాట అశోక్ ఆధ్వర్యంలో రాస్తారోకోను చేపట్టి, ట్రాఫిక్‌ను స్తంభింపజేశారు. బీజేపీ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ కార్యకర్తలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అల్లర్లు జరిగితే అదుపు చేయాల్సిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలే అల్లర్లకు కారణమైతే ఎలా ప్రశ్నించారు. బీజేపీ, బీజేవైఎం నాయకులు లక్ష్మీకాంత్‌రెడ్డి, చెట్ల వెంకటేష్, మోహన్‌సింగ్, హరిభూషణ్, ఎం. మురళి, సుధాకర్, నర్సింహ, బాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లు : ప్రియాంక గాంధీపై మాజీ ఎంపీ రమేశ్ బిధూరి అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై యువజన కాంగ్రెస్ కార్యకర్తల దాడిని నిరసిస్తూ ఆమనగల్లు పట్టణంలో బుధధవారం పెద్దఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్యలు పాల్గొన్నారు. హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి రాజీవ్ గాంధీ చౌక్‌వద్ద రోడ్డు బైటాయించి ధర్నా చేపట్టారు. గోరటి నర్సింహ, చెన్నకేశవులు, తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్ : బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై యువజన కాంగ్రెస్ కార్యకర్తల దాడిని నిరసిస్తూ బీజేపీ నాయకులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి జాతీయ రహదారిపై ధర్నాకు దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీ మండలాధ్యక్షుడు మన్యనాయక్, నాయకులు శంకర్ నాయక్, రెడ్యానాయక్, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి భగీరథ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సాయిలాల్‌నాయక్, నాయకులు లక్ష్మణ్ నాయక్, నింగ్యారి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం : బీజేపీ కార్యాలయం, కార్యకర్తలపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి హేయమైన చర్య అని బీజేవైఎం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కన్వీనర్ రవీందర్‌రెడ్డి అన్నారు. దాడిని నిరసిస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో సాగర్ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర కార్యవర్గసభ్యుడు, కౌన్సిలర్ భాస్కర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, దొండ రమణ రెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు శ్రీశైలం, తదితరులున్నారు.

శంకర్‌పల్లి : నగరంలోని బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడం హేయమని, అమానుషమైన చర్యయని శంకర్‌పల్లి మున్సిపల్ అధ్యక్షుడు బీర్ల సురేష్ అన్నారు. శంకర్‌పల్లిలో విలేకరులతో మాట్లాడుతూ అధికారం మదంతో కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీ కార్యాలయంపై దాడి చేశారని, ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే పద్ధతులు అనేకం ఉన్నాయని గుర్తుచేశారు. జిల్లా అధికార ప్రతినిధి తొండ రవి, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు బండ వెంకటేష్, నాయకులు రాంరెడ్డి, రాజ్‌కుమార్, జయరాంరెడ్డి, తదితరులున్నారు.

శంషాబాద్ : బీజేపీ కార్యాలయంపై దాడిని నిరసిస్తూ బీజేపీ కార్యకర్తలు శంషాబాద్ మున్సిపల్ కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. దేవేందర్, రాహుల్, మహిపాల్‌రెడ్డి, నాయకులు గొల్లపల్లి స్వామి, విజయభాస్కర్‌రెడ్డి, జగ్గీవన్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, రాజిరెడ్డి, అశోక్, వీరేష్, జనార్ధన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

శంకర్‌పల్లి : కర్ణాకట మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప మనువడు, అమేయ గ్రెగ్ గ్రూప్ అధినేత నిఖిల్‌చంద్ర ముళ్లపూడి బుధవారం చందిప్ప మరకత శివాలయాన్ని దర్శించుకున్నారు. అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. అర్చకులు శివసాయిప్రసాద్ ఆలయ చిత్రపటాన్ని అందజేశారు. సినీనటి కారుణ్య చౌదరి, సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ సైతం మరకత శివాలయాన్ని దర్శించుకున్నారు.

షాబాద్ : హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షాబాద్ బాలుర ఉన్నత పాఠశాలలో మండలస్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు ఒలంపిక్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ జాయింట్ సెక్రటరీ, హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్‌కుమార్ నగదు, బహుమతులు అందజేశారు. 64 మందికి ప్రోత్సాహక బహుమతులందించారు. ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

షాద్‌నగర్ రూరల్ : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, క్యాంప్ కార్యాలయంపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని షాద్‌నగర్ కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు బుధవారం పోలీసులకు పిర్యాదు చేశారు.

షాద్‌నగర్ రూరల్ : మద్యపాన నిషేధ గ్రామంగా మార్చుకోవడం శుభ పరిణామమని, అదే స్ఫూర్తితో అభివృద్ధి చెందాలని షాద్‌నగర్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ తెలిపారు. సంపూర్ణ మద్య నిషేధానికి తీర్మానం చేసిన ఫరూఖ్‌నగర్ మండలం చించోడు గ్రామాన్ని బుధవారం ఆయన సందర్శించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు రూ.75వేలు అందించారు.

కేశంపేట : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై తప్పుడు ప్రచారం చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలంటూ బుధవారం కేశంపేట సీఐ నరహరికి కాంగ్రెస్ నాయకులు పిర్యాదు చేశారు. సురేష్ రెడ్డి, గిరిధర్ యాదవ్, తదితరులున్నారు.

కడ్తాల్ : వంపుగూడ, చల్లంపల్లి, కడ్తాల గ్రామాల మీదుగా మైనింగ్ వాహనాల రాకపోకలతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మైనింగ్ వాహనాలను రానివ్వద్దని కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు అశోక్, చల్లపల్లి మాజీ సర్పంచ్ నరేందర్‌ల ఆధ్వర్యంలో నాయకులు తహసీల్దార్ ముంతాజ్‌కు వినతి పత్రం అందజేశారు.

యాచారం : డ్రమ్‌సీడర్‌తో వరి నాట్లువేసుకుంటే కూలీల శ్రమ లేకపోగా డబ్బు ఆదా అవడంతో పాటు త్వరిగతిన నాట్లు వేసుకోవచ్చని యాచారం మండల వ్యవసాయాధికారి రవినాథ్ రైతులకు వివరించారు. మండలంలోని తమ్మలోనిగూడలో వెంకటేష్ పొలంలో డ్రమ్‌సీడర్‌తో వరి నాట్లు వేసే విధానాన్ని ఆయన రైతులకు ప్రయోగాత్మకంగా వివరించారు.

కేశంపేట : చైనాలో హెచ్ఎంపీవీ వ్యాప్తి చెందుతుండంతో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిమ్స్ వైద్యులు పూనమ్, సుతార్, భవ్యశిఖా, ప్రతీ, హనీనాలు సూచించారు. సంగెం ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎంపీవీ వైరస్, క్షయ(టీబీ)పై అవగహన కల్పించారు.

కేశంపేట : పోమాల్‌పల్లిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఎంపీవో కిష్టయ్య, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్‌లు పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రూ.10లక్షల నిధులు కేటాయించారని తెలిపారు.

కేశంపేట : మాజీ జడ్పీటీసీ పల్లె నర్సింగ్ రావు కొండారెడ్డిపల్లిలో కొండారెడ్డిపల్లి ప్రీమియర్ లీగ్ సీజన్-5 క్రికెట్ పోటీలను ప్రారంభించారు. బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు కానం ప్రేమ్ కుమార్ గౌడ్, శేఖర్ పంతులు, శ్రీనివాస్, తదితరులున్నారు.

ఆమనగల్లు : పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని కడ్తాల రైతు వేదిక వద్ద నిర్వహించారు. మండలాధ్యక్షురాలు పద్మావతమ్మ, కార్యదర్శి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఇంద్రారెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

క్రైం కార్నర్

భార్యను కడతేర్చిన భర్తకు జీవిత ఖైదు

మహేశ్వరం, జనవరి 8(ఆంధ్రజ్యోతి): భార్యను హత్యచేసిన భర్తకు ఎల్బీనగర్ కోర్టు రూ.5 వేల జరిమానాతో పాటు జీవిత ఖైదు విధించింది. 2021లో మహేశ్వరం మండలం మాణిక్యమ్మగూడకు చెందిన అలువాల నర్సింహ(35) తన భార్య లక్ష్మమ్మ(30)ను హత్య చేశాడు. అప్పటి సీఐ మధుసూదన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి నర్సింహను రిమాండ్‌కు తరలించారు. అప్పటి నుంచి విచారణలో ఉన్న ఈ కేసులో నర్సింహకు ఎల్బీనగర్ కోర్టు జీవితఖైదు విధిస్తూ బుధవారం తీర్పునిచ్చిందని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

మంగల్‌పల్లి అటవీ ప్రాంతంలో అస్థిపంజరం లభ్యం

● ఎంపీ పటేల్‌గూడకు చెందిన లక్ష్మయ్యగా గుర్తింపు

ఆదిభట్ల, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మంగల్‌పల్లి అటవీ ప్రాంతంలో అస్థిపంజరం లభ్యమైన ఘటన బుధవారం చోటుచేసుకుంది. సీఐ రాఘవేందర్‌రెడ్డి కథనం మేరకు.. అది ఆదిభట్ల మున్సిపాలిటీ ఎంపీ పటేల్‌గూడకు చెందిన యంజాల లక్ష్మయ్య(70)దిగా గుర్తించారు. 3 నెలల క్రితం లక్ష్మయ్య మతిస్థిమితం కోల్పోయి ఇంటి నుంచి బయలకు వెళ్లినట్లు కుటుంబ సభ్యులు గతేడాది సెప్టెంబరులో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఈక్రమంలో అతడి అస్థిపంజరం మంగల్‌పల్లి అటవీ ప్రాంతంలో లభ్యమైంది. అటవీ ప్రాంతంలోకి గొర్రెలను మేతకు తీసుకెళ్లిన ఓ కాపరి అస్థిపంజరాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. సీఐ రాఘవేందర్‌రెడ్డి ఎస్సై బాల్‌రాజు, క్లూస్ టీంతో ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అస్థిపంజరంపై ఉన్న చొక్క, చేతికి ఉన్న తిరుమల వేంకటేశ్వరుడి దారం ఆధారంగా లక్ష్మయ్యగా గుర్తించి శవపరీక్ష నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

వీధికుక్క దాడిలో ఇద్దరికి గాయాలు

చౌదరిగూడ, జనవరి 8(ఆంధ్రజ్యోతి): వీధికుక్క దాడిలో ఓ బాలుడు, మహిళకు గాయాలైన ఘటన జిల్లేడ్ చౌదరిగూడ మండలం చింతకుంట తండా గ్రామ పంచాయతీ పరిధిలోని గోవులబండ తండాలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. తండావాసులు కథనం మేరకు.. గోవులబండ తండాకు చెందిన మహిళ అంబిక (28), చందర్, గౌరీల కుమారుడు అఖిల్ (7) ఇంటి వద్ద ఉండగా అటువైపుగా వచ్చిన వీధికుక్క దాడి చేయడంతో అంబికకు మోచేతిపై గాయం కాగా, అఖిల్‌కు ఎద భాగంలో దాడి చేయడంతో కుటుంబ సభ్యులు కొందుర్గు ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించి, అనంతరం షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు.

చికిత్స పొందుతూ గీత కార్మికుడి మృతి

కడ్తాల్, జనవరి 8(ఆంధ్రజ్యోతి): తాటిచెట్టుపై నుంచి కిందపడి ఓ గీతకార్మికుడు మృతిచెందాడు. మండలంలోని ముద్విన్‌కు చెందిన కట్ట వెంకటయ్య(45) మంగళవారం సాయంత్రం వ్యవసాయ పొలం వద్ద ఉన్న తాటిచెట్టు ఎక్కాడు. కల్లుగీసే క్రమంలో జారి కింద పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబికులు నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. మృతుడు వెంకటయ్య భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శివప్రసాద్ తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

కొత్తూర్, జనవరి 8(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పెంజర్ల రోడ్డులో బుధవారం ఓ ఆటోలో తరలిస్తున్న పీడీఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. భువనగిరి ప్రాంతానికి చెందిన శ్రవణ్ తన ఆటోలో 150కేజీల పీడీఎస్ బియ్యంను అక్రమంగా తరలిస్తుండగా, పోలీసుల తనిఖీలో పట్టుకున్నట్లు తెలిపారు. బియ్యం స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ యజమానిపై కేసు

కొత్తూర్, జనవరి 8(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో ఓ బాలుడి చేత పనిచేయిస్తున్న యజమానిపై స్మైల్ టీం పోలీసులు కేసు నమోదు చేశారని స్థానిక ఎస్సై శ్రీనివాస్ చెప్పారు. ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌పై స్మైల్‌టీం పోలీసులు బుధవారం దాడులు నిర్వహించి బాలుడికి విముక్తి కల్పించి, యాజమాని బిక్షుసాహంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

డ్రైవర్ నిర్లక్ష్యానికి కుటుంబం బలి

● స్కూటీని ఢీకొట్టిన టిప్పర్

● తల్లీకూతురు దుర్మరణం, తండ్రికి తీవ్ర గాయాలు

పహాడిషరీఫ్, జనవరి 8(ఆంధ్రజ్యోతి): టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం ఓ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. టిప్పర్ లారీ బైక్‌ను ఢీ కొట్టడంతో తల్లీకూతుళ్లు దుర్మరణం పాలయ్యారు. తన కళ్లముందే తన భార్య, బిడ్డను పోగొట్టుకున్న క్షతగాత్రుడు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చేరాడు. విగతజీవులుగా పడి ఉన్న తల్లీకూతుళ్లను పోలీసులు ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఈ ఘటన పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కల్వకుర్తి మండలం ఎల్లికల్ గ్రామానికి చెందిన గోపాల్ తన ద్విచక్ర వాహనంపై కూతురుకు ఎర్రరక్త కణాలు తక్కువగా ఉండడంతో చికిత్స నిమిత్తం భార్య లక్ష్మమ్మ(32), కూతురు విజయ(14)తో కలిసి కల్వకుర్తి నుంచి బైక్‌పై ఉస్మానియా ఆస్పత్రికి వెళుతుండగా తుక్కుగూడ అవుటర్ రింగ్ రోడ్డు బ్రిడ్జి వద్దకు రాగానే అతివేగంగా వచ్చిన టిప్పర్ ఢీకొట్టింది. తల్లీకూతుళ్లు అక్కడికక్కడే మృతిచెందగా.. వాహనం నడుపుతున్న గోపాల్‌కు తీవ్రగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గోపాల్‌ను ఆసుపత్రికి తరలించారు. తల్లీకూతుళ్ల మృతదేహాలను ఉస్మానియా మార్చురీకి తరలించారు. పహాడీషరీఫ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


డబ్బు కన్నా కాలం విలువైంది



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న అంజయ్యయాదవ్

షాద్‌నగర్ అర్బన్, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): డబ్బు కన్నా కాలం విలువైందని, దానిని సరిగ్గా వాడుకుంటేనే విజయం సాధిస్తారని మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తెలిపారు. షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్, 25వ వార్డు కౌన్సిలర్ మాధురి నందకిషోర్, అఖిల భారత యాదవ మహాసభ షాద్‌నగర్ శాఖ ముద్రించిన 2025 ఆంగ్లనామ సంవత్సర క్యాలెండర్లను బుధవారం ఆయన ఆవిష్కరించారు. వైస్ చైర్మన్ నటరాజ్, కౌన్సిలర్ నందీశ్వర్, సింగిల్ విండో చైర్మన్ బక్కన్న యాదవ్, బీఆర్ఎస్ నాయకులు నందకిషోర్, నక్కల వెంకటేష్‌గౌడ్, యాదవమహా సభ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి రాజారత్నం

కేశంపేట, జనవరి 8(ఆంధ్ర జ్యోతి): గ్రామాల్లో నెలకొన్న సమస్యలు గుర్తించి పరిష్కరించాలని కేశంపేట మండల ప్రత్యేకాధికారి రాజారత్నం సూచించారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రత్యేకాధికారులు ప్రజాసమస్యలపై దృష్టి సారించాలనిచ తాగునీటి సమస్య రాకుండా చూసుకోవాలని సూచించారు. సమావేశం తూతూ మంత్రంగా సాగింది. ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డి ఎంపీవో కిష్టయ్య, ఎంఈవో చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.